# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

గురువారం /జూన్ 15 / 2023

https://vijayamdaily.com



# అమిత్‌షా తెలంగాణ పర్యటన రద్దు



## గుజరాత్ తుఫాన్ కారణమంటూ వాయిదా

- అవాక్కైనా బీజేపీ నేతలు
- స్పష్టం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా ఖమ్మం పర్యటన ఆకస్మికంగా వాయిదా పడింది. గుజరాత్ తుపాన్ కారణంగా పర్యటన వాయిదా వేసినట్లు బీజేపీ నాయకులు ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఖమ్మం లో జరగాల్సి ఉండగా, అది రద్దు అయినట్లు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రకటించారు. అరేబియా సముద్రంలో ఏర్పడిన తీవ్ర తుపాన్ బిపర్ జాయ్ కారణంగా రేపు కేంద్ర హెూం మంత్రి పర్యటనను రద్దు చేశామని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఖమ్మంలో నిర్వహించే సభ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని బండి సంజయ్ ప్రకటించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఖమ్మం జిల్లా పర్యటన ఖరారైంది. ఈనెల 15న ఖమ్మం లో భారీ బహిరంగ సభను నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేయగా, సుమారు లక్ష మందికి పైగా జనంతో బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను ఆహ్వానించగా ఆయన అంగీకరించారు. దీంతో ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా చర్చాంశనీయంగా మారింది. అమిత్ షా ఖమ్మం జిల్లాలో పర్యటన ఎవరి కోసం..?

➤ వివరాలు 05లో..

## కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలు..

- పేదలకు ఉచితంగా కీలక శస్త్రచికిత్సలు
- జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు
- క్షేత్ర స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే పల్లె, బస్తీ దవాఖానల ఏర్పాటు
- ప్రతి జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ టీ-హబ్‌ల ఏర్పాటుతో ఉచితంగా పరీక్షలు
- అన్ని వర్గాల్లో పెరిగిన నమ్మకం
- నేడు వరల్డ్ బ్లడ్ డొనర్స్ డే సందర్భంగా మంత్రి పువ్వాడ రక్త దానం
- రేడియోలజి ల్యాబ్, డయాలసిస్ సెంటర్, కీమోతెరఫీ వార్డు ప్రారంభోత్సవం..న్యూట్రిషన్ కీట్స్ పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

➤ వివరాలు 02లో..




ఖమ్మం ప్రతినిధి, జూన్ 14(విజయం న్యూస్): నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అం టూ ఓ సినీ కవి రాసిన పా ట నానుడిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై ద్య ఆరోగ్య వ్యవస్థలో స మూల మార్పులు తెచ్చి, నేను వస్త బిడ్డో సర్కారు దవాఖానకు అని పాడుకునే రోజులు వచ్చాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రేడియోలజి ల్యాబ్, డయాలసిస్ సెంటర్, కీమోథెరపి కేంద్రాలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

## టీఆర్ఎస్ పేరు బీఆర్ఎస్‌గా మార్పు

- కేసీఆర్ అభ్యర్థన మేరకు ఈ మార్పు
- లోక్ సభ లో బీఆర్ఎస్ పాత్ర మరింత కీలకం
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి, జూన్ 14(విజయం న్యూస్): లోక్ సభలో ఇక నుంచి తెలంగాణా రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితి గా మార్పు చేస్తూ లోక్ సభ సచివాలయం ఉత్తర్వులు ఇచ్చిందని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు చేసిన అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయని చెప్పారు.

➤ వివరాలు 03లో..

## పోలీసులు ఖబర్దార్

### అక్రమ కేసులు సహించం..

- భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



02లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని పోలీసులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కూసుమంచి మండలం ముత్యాల గూడెంలో అధికార పార్టీ నేతలు కావాలనే అల్లర్లు సృష్టించి పార్టీల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే దీనిని అదుపు చేయకుండా ఇంకా ప్రోత్సాహిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని బండి పడ్డారు. లా అండ్ ఆర్డర్ ను కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీ చెప్పు చేతల్లో ఉండడం రాజ్యాంగ విరుద్ధమని అధికారం అధికారం ఎవరికీ శాశ్వతం కాదని




# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఫోరం చైర్ పర్సన్ సత్యనారాయణ

**ఏన్కూరు జూన్ 14 (విజయం న్యూస్)**

విద్యుత్ వినియోగదారుల సమస్యలే పరిష్కార లక్ష్యం అని ఎన్పీడీసీఎల్ వరంగల్ రీజనల్ ఫోరం చైర్ పర్సన్ సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో వినియోగదారుల ఫోరం సదస్సు జరిగింది. అనంతరం వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసి సమస్య పరిష్కారం కానప్పుడు మాత్రమే తమకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు. కోర్టులను ఆశ్రయించే కన్నా ఫోరం లను ఆశ్రయిస్తే సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫోరం టెక్నికల్ మెంబర్ తిరుమల రావు, ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేందర్, డి ఈ రాములు, ఏడి ఖాదర్ బాబు, తల్లాడ కుర్నవల్లి ఏఈలు రాజేష్, సుందర్ కుమార్,సబ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బేడీలు వేసినోళ్లను శిక్షించాలి

- కడుపుకు అన్నం పెట్టే రైతుల చేతులకు బేడీలు వేయడమా..?
- రైతు ఆగ్రహానికి బీఆర్ఎస్ సమిది అవ్వడం ఖాయం
- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్
- కూసుమంచిలో నిరసన ర్యాలీ.. అంబేద్కర్ విగ్రహానికి వినతి

**కూసుమంచి, జూన్ 13(విజయంన్యూస్):**

రైతులంటే సీఎం కేసీఆర్ కు ఇష్టం లేదని, కేవలం కాంట్రాక్టర్లు, కమీషన్ ఇచ్చేవారంటే ఆయనకు అమితమైన ప్రేమ ఉందని, అందుకే రైతుల చేతులకు బేడీలేసి జైలుకు పంపిస్తున్నారని, రైతులకు బేడిలు వేసిన వారిని కఠినంగా శిక్షించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్ ఆరోపించారు. భువనగిరి జిల్లాలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్, కూసుమంచి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం కూసుమంచి మండల కేంద్రంలో నల్లబ్యాడ్జిలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జిలను మూతికి కట్టుకుని మౌన నిరసన చేసి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో నలుగురు రైతులు యాదగిరి, మల్లేషం, నిఖిల్, బాల నర్సింహులు అనే రైతులు తమ భూములు పోతున్నాయని, అలైన్ మెంట్ మార్చాలని మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కోరగా ఆయన బదులీవ్వకపోవడంతో ఆ రైతులు అడ్డుపడ్డారని, దీంతో ఆగ్రహించిన మంత్రి రైతులపై మంత్రి జగద్వీశ్వర్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించారని అన్నారు. భువనగిరి నుంచి తీసుకెళున్న సమయంలో రైతులకు బేడిలు వేసి తీసుకెళ్లడం దారుణమని అన్నారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేయడం జరిగిందని, అప్పుడు తీవ్రంగా విమ్మర్శలు వచ్చాయని అన్నారు. ఇప్పుడు భువనగిరి జిల్లాలో నలుగురు రైతులకు బేడీలు వేసి ప్రభుత్వం రైతు వ్యతిరేకత చాటుకుందన్నారు. బేడిలు వేసిన రైతులను వెంటనే బేషరత్తుగా వదిలేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల, రైతాంగం పట్ల ఎప్పుడు చవితి ప్రేమను చూపిస్తుందన్నారు. రైతు బంధు అంటూ పేదల డబ్బును భూ బకాసురలుకు, అర్థిక వేత్తలకు, వందల ఎకరాల భూస్వాములకు మేలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు రుణమాఫీ అమలు చేయకపోగా, ఎరువులు, విత్తనాల ధరలను అమాంతంగా పెంచేశారని, ప్రభుత్వ సబ్సిడీలను రద్దు చేసిందన్నారు. ముఖ్యంగా ధాన్యం, మొక్క జొన్నల కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం వహించిందన్నారు. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆ రైతులను కనీసం కాపాడే నాథుడే కరువైయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్ గౌడ్, ఎండీ. ఖలీమ్, బెల్లంకొండ కిరణ్ కుమార్,బానోతు సత్యం, మూడుముంతల గంగరాజుయాదవ్, వడ్తియా సైదులునాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్, ఉపాధ్యక్షుడు మాదవ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి లచ్చునాయక్, రాంరెడ్డి, పాపారావు తదితరులు హాజరైయ్యారు.



# కిసాన్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా బాదావత్ నరేష్ నియామకం
- ఉపాధ్యక్షులుగా మాదవ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లచ్చునాయక్, కార్యదర్శిగా వెంకటరమణ నియామకం
- నియామక పత్రాలను అందించిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్కా శేఖర్



**కూసుమంచి, జూన్ 14(విజయం న్యూస్):**

కిసాన్ కాంగ్రెస్ మండల నూతన కమిటీని జిల్లా కమిటీ నియామకం చేసింది. ఈ మేరకు సీఎల్పీనేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ నూతన కమిటీ బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ హట్యతండాకు చెందిన బాదావత్ నరేష్‌ను నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా పెరికసింగారం గ్రామానికి చెందిన బుస్సా మాదవ్ రెడ్డి, కూసుమంచి గ్రామానికి చెందిన గుండా భూపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా లింగరంతండా పంచాయతీ శివారు లచ్చునాయక్, మండల కార్యదర్శిగా కొత్తూరు గ్రామానికి చెందిన లోడిగ వెంకటరమణలను నియామకం చేశారు. ఈ సందర్భంగా వారికి కూసుమంచి మండల కేంద్రంలోని మిని గాంధీభవన్ లో నియామక పత్రాలను జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి నాగిరెడ్డి రమేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మొక్కాశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పని చేసే ప్రతి ఒక్కరికి పదవులు వర్తిస్తాయన్నారు. రాష్ట్రంలో రైతుల పట్ల, రైతు వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. రైతు సమస్యలను తెలుసుకుని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ పనిచేయాలని కోరారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో కిసాన్ కాంగ్రెస్ కమిటీలను నియమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ.హాఫీజుద్దీన్ మాట్లాడుతూ కిసాన్ కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యులందరికి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తమ వంతుగా పనిచేయాలని, రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు పనిచేయాలని డిమాండ్ చేశారు.

### మాపై నమ్మకముంచి పదవులిచ్చినవారందరికి ధన్యవాదాలు

మాపై నమ్మకముంచి మాకు పదవులిచ్చిన సీఎల్పీనేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్, మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకం పెట్టి పదవులను ఇచ్చినందుకు ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్ గౌడ్, ఎండీ. ఖలీమ్, బెల్లంకొండ కిరణ్ కుమార్, మూడుముంతల గంగరాజుయాదవ్, వడ్తియా సైదులునాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, రాంరెడ్డి, పాపారావు తదితరులు హాజరైయ్యారు.



